# కర్షకరత్న అవార్డు అందుకున్న చైర్మన్ పెంటయ్యగౌడ్



ఢిల్లీలో కర్షకరత్న అవార్డు అందుకుంటున్న చేవెళ్ల మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్యగౌడ్

**చేవెళ్ల, డిసెంబర్ 15(ఆంధ్రప్రభ) :** చేవెళ్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డమీద పెంటయ్యగౌడ్‌కు కర్షక రత్న అవార్డు వరించింది. ఆదివారం దేశ రాజాధాని ఢిల్లీలో జరిగిన బహుజన సాహిత్య అకాడమీ 17వ నేషనల్ కాన్ఫరెన్స్ కార్యక్రమంలో భాగంగా సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షుడు నల్లా రాధాకృష్ణ, ప్రధాన కార్యదర్శి డా. సుబ్రమణియన్ తదితరుల చేతుల మీదుగా పెంటయ్యగౌడ్‌కు అవార్డును ప్రధానం చేశారు. ఈ అవార్డు రావడం తనకు మరింత బాధ్యతను పెంచడంతోపాటు చాలా సంతోషంగా ఉందని మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్యగౌడ్ తెలిపారు. కర్షక రత్న అవార్డు రావడం పట్ల మండల ప్రజలు, ఆయా పార్టీల నాయకులు చైర్మన్ పెంటయ్యగౌడ్‌కు అభినందనలు తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు సాహిత్యాన్ని ముందుకు తీసుకుపోవడం కోసం బహుజన సాహిత్య అకాడమీ నిర్వహకులు ప్రతి సంవత్సరం ప్రజా ఉద్యమకారులకు, సంఘం సేవకులకు, కవులకు, రచయితలకు, స్వచ్ఛంద సంస్థలకు ఈ అవార్డులను అందజేయడం జరుగుతుందని అకాడమీ అధ్యక్షుడు రాధా కృష్ణపేర్కన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా రాష్ట్రాల అధ్యక్షులు మన్వీర్ సింగ్, యంయం గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో భజన కార్యక్రమం



భజన భక్తులకు రూ. 5వేలు విరాళం ఇస్తున్న బీజేపీ యువ నాయకులు క్రిష్ణ మోహన్ ముదిరాజ్

**చేవెళ్ల రూరల్, డిసెంబర్ 15(ఆంధ్రప్రభ) :** శుక్లపక్షం మోక్ష ఏకాదశి సందర్భంగా చేవెళ్ల మండలం పామెన గ్రామంలో 41రోజు భక్తిశ్రద్ధలతో భజన భజన కార్యక్రమాలు నిర్వహించారు. ప్రతిరోజు ఒకరి ఇంట్లోమొత్తం 41 కుటుంబాలలో భజన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. భజన భక్తులు మోక్ష ఏకాదశి భజనకు ప్రసిద్ధి చెందిందిగా భావిస్తారు. ఆదివారం ముగింపు రోజు సందర్భంగా బిజెపి యువ మోర్చా ఉపాధ్యక్షుడు క్రిష్ణమోహన్ ముదిరాజ్ భజన భక్తులను సన్మానించి వారికి రూ. 5వేలు విరాళం అందజేశారు. ఇకముందు భజన భక్తులకు ఇలాంటి సహాయ సహకారాలు తమ వంతు సహాయం అందిస్తానన్నారు. గ్రామస్తులు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భజన భక్తులు రాములు, నర్సింలు, గోపాల్, శేఖర్, రామ్, చంద్రయ్య, అంజయ్య, శివనాగం, ఆత్మలింగం, సదానందం, శ్రీశైలం, ప్రసాద్ కుమార్, విజయ్, రవి, కృష్ణ తదితరులు ఉన్నారు.

# పేద విద్యార్థుల పక్షాన భాజపా

- భాజపా ఓబీసీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి ఎల్లని వెంకటేష్‌గౌడ్



ఎల్లని వెంకటేష్‌గౌడ్

**మొయినాబాద్, డిసెంబర్ 15(ఆంధ్రప్రభ) :** ప్రభుత్వాలు మారిన పేద విద్యార్థుల కలలు కలలుగానే మిగిలిపోయాయని భారతీయ జనతా పార్టీ ఓ బిసి రంగారెడ్డి జిల్లా కార్యదర్శి ఎల్లని వెంకటేష్ గౌడ్ అన్నారు. మొయినాబాద్ మండలంలో గత పది సంవత్సరాలు పాలించిన బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక సంవత్సరం పాలించిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు క్రీడల కొరకు గ్రౌండ్‌ను ఏర్పాటు చేయడంలో విఫలమయ్యారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులను విద్యా, క్రీడా రంగాలలో ప్రోత్సహిస్తున్నామని చెప్పిన పాలకులు ప్రస్తుతం వాటిని నెరవేర్చె ఆలోచనలు మాటలకే పరిమితునాయి తప్ప చేతలలో కాకపోవడం వలన పేద విద్యార్థులు క్రీడలలో నైపుణ్యమున్న విద్యార్థులు వారి లక్ష్యాలను చేరుకోలేక పోతున్నారని వెల్లడించారు. ముఖ్యంగా ప్రభుత్వ భూముల్లో ప్రైవేటు బిల్డింగులు కట్టి విద్యాలయాలు కొనసాగుతున్నాయి, ప్రైవేటు బిల్డింగులలో ప్రభుత్వ బడులు కొనసాగుతున్నాయని, తద్వారా ప్రభుత్వానికి చాలా నష్టం జరుగుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ప్రజా పాలన పేరుతో తెలంగాణ రాష్ట్రాన్ని దివాలా తీసే స్థితికి కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిందని, గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తుందని, ఇది ప్రజలకు ఏమాత్రం ప్రయోజనకరంగా కాదని ఆయన వెల్లడించారు. ప్రభుత్వ పాఠశాలలో బలోపేతం చేయాలంటే ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత మిగిలిన భర్తీలను వెంటనే మెగా డీఎస్సీ వేసి ప్రభుత్వ పేద విద్యార్థులపై ఉన్న ప్రేమను చాటుకోవాలని ఆయన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# ఆంజనేయ స్వామి దేవాలయంలో విగ్రహా, ధ్వజస్తంభ ప్రతిష్ఠ



ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న మాజీ ఎమ్మెల్యే

**షాద్‌నగర్, డిసెంబర్ 15(ఆంధ్రప్రభ) :** ఫరూఖ్ నగర్ మండలంలోని మేళ్లబాయి తండాలో ఆదివారం ఆంజనేయ స్వామి దేవాలయంలో జరుగుతున్న విగ్రహా ధ్వజస్థంభ ప్రతిష్ట కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆంజనేయ స్వామి ఆశీస్సులతో ప్రజలందరు చల్లగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటిసి నేనావత్ దేవి హన్య నాయక్, బిఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్మికులకు
# వేతనాలు తీర్చండి

- నెల నెల జీతాలు రాక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం

**బంటారం, డిసెంబర్ 15 (ఆంధ్రప్రభ) :** ఉద్యోగ భద్రత కరువై చాలీచాలని వేతనాలతో, నెలనెలా సక్రమంగా రాణి వేతనాలతో కాలం వెల్లదీస్తున్న పంచాయతీ కార్మికుల సమస్యలు తీర్చేలా చర్యలు తీసుకోవాలని వికారాబాద్ జిల్లా బంటారం మండల పరిధిలోని వివిధ గ్రామాల పంచాయతీ వర్కర్లు, సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోజంతా రెక్కలు ముక్కలు చేసుకుని కష్టపడి పనిచేసిన సరైన గుర్తింపు లేదని వెట్టి చాకిరి చేపిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామపంచాయతీలలో పారిశుద్ధ పనులు చేస్తూ.. గ్రామంలో ఏ సమస్య అయినా కార్మికులే ముందుండి పనిచేస్తున్నారు. కారో బార్లు అనేకపనులు చేస్తూ ఉన్నారు. వేతనాలు రాక కుటుంబాలను నడప లేక పిల్లలను సరైన విద్య అందించలేక నానా అవస్థలు పడుతున్నామని పంచాయతీల కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చిన్న గ్రామపంచాయతీలకు వేతనాలు అందక కార్మికుల కుటుంబాలు తీవ్ర మనోవేదనకు గురవుతున్నారు. ఈ నేపథ్యంలో పంచాయతీల కార్మికులు తమ న్యాయమైన డిమాండ్లు నెరవేర్చాలని ఈ నెల 17న ఛలో హైదరాబాద్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఇందిరా పార్క్ దగ్గర మహాధర్నా కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నారని ఆ ధర్నాకు మండలంలోని పంచాయతీ కార్మికులు అందరూ హాజరై తమ గలాన్ని వినిపించాలని జిల్లా కారోబర్ల సంఘం కోశాధికారి బల్పాటి నర్సింలు పేర్కొన్నారు.

# అయ్యప్ప స్వాములకు అల్పాహారం



అల్పాహారం కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు

**శంషాబాద్ , డిసెంబర్ 15 (ఆంధ్రప్రభ) :** అన్నదానం మహాదానమని స్వాములకు ఏర్పాటు చేయడం ఎంతో ఆనందంగా ఉందని ఎలాగల బిక్షపతి అన్నారు. ఆదివారం శంషాబాద్ మండల పరిధిలోని అమ్మపల్లి సీతారామచంద్రస్వామి ఆలయంలో ఎలాగల బిక్షపతి ఆధ్వర్యంలో భక్తి శ్రద్దలతో స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి అల్పాహారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత కలుగుతుందని అన్నారు. స్వాములకు సేవ లందించడంతో సంతృప్తి కలిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో బక్క లక్ష్మణ్, ప్రవీణ్, శివ, యాదగిరి, నర్సింగ్, ప్రశాంత్, ప్రబాకర్, రాజు, రవి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్‌కే టెంట్ హౌస్‌లో
# అగ్ని ప్రమాదం



మంటలను ఆర్పుతున్న దృశ్యం

**శామీర్ పేట, డిసెంబర్ 15 (ఆంధ్రప్రభ) :**

తుంకుంట మున్సిపల్‌లోని ఉప్ప ర్ పల్లిలో గల ఆర్‌కె టెంట్ హౌస్‌లో ఆదివారం అగ్ని ప్రమాదం సంభవించింది. టెంట్ హౌస్‌లో ప్రమాదవశాత్తు విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో మాటలు అంటుకోవడంతో సమాచారం అందుకన్న అగ్ని మాపక దళం వారు సంఘటన స్థలా నికి చేరుకొని మంటలను ఆర్పివేశారు. ఈ ఘటనలో సుమారు రూ.10 నుంచి 15 లక్షల వరకు ఆస్తి నష్టం జరిగినట్లు బాధితులు అంచనాగా పేర్కొన్నారు.

## ఎంసీపల్లి కాంగ్రెస్ సేవాదళ్
# నూతన అధ్యక్షుడి ఎన్నిక

**శామీర్‌పేట, డిసెంబర్ 15 (ఆంధ్రప్రభ) :**

ఎంసీ పల్లి మండల కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షుడిగా ఎండి జాఫర్ షరీఫ్ నియామకం అయ్యారు. మూడు చింతలపల్లి మండలం కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షునిగా జగన్ గూడ గ్రామానికి చెందిన ఎండి జాఫర్ షరీఫ్‌ను నియమిస్తూ రాష్ట్ర సేవాదళ్ ప్రెసిడెంట్ మిద్దెల జితేందర్ ఆదివారం నియామాక పత్రం అందజేశారు. తనపై నమ్మకం ఉంచి మూడు చింతలపల్లి మండల కాంగ్రెస్ సేవాదళ్ ప్రెసిడెంట్‌గా నియమించినందుకు రాష్ట్ర సేవా ప్రెసిడెంట్ మిద్దెల జితేందర్‌కు, మేడ్చల్ నియోజకవర్గం పార్టీ ఇంచార్జి తోటకూర వజ్రేష్ యాదవ్‌కు, మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డికి, జిల్లా అధ్యక్షులు హరివర్ధన్ రెడ్డికి జిల్లా సేవాదళ్ ప్రెసిడెంట్ షఫీ ఉద్దీన్‌కు, మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నరసింహులు యాదవ్‌కు తనకు సహకరించిన పార్టీ నాయకులకు జాఫర్ షరీఫ్ ధన్యవాదాలు తెలియజేశారు.

# 18న వేలం పాట

- వెల్లడించిన ఆలయ కార్య నిర్వాహణాధికారి నరేందర్

**వికారాబాద్, డిసెంబర్ 15 (ఆంధ్రప్రభ) :**

ఈ నెల 18వ తేదీన అనంతగిరి ఆలయంలో పార్కింగ్ ఫీజు వసూలు హక్కు, కొబ్బరి కాయలు అమ్ముకొనే హక్కు వేలం పాట నిర్వహిస్తున్నట్టు ఆలయ కార్య నిర్వహణ అధికారి నరేందర్ ధర్మకర్త పద్మనాభం తెలిపారు. ఆదివారం విడుదల చేసిన ప్రకటనలో వారు శ్రీ అనంత పద్మనాభ స్వామి దేవాలయం అనంతగిరిలో ఒక్క సంవత్సరం కాలపరిమితి అనగా తేది జనవరి 1-2025 నుండి 31 డిసెంబర్ 2025 వరకు దేవాలయంలో పార్కింగ్ ఫీజు వసూలు చేసుకొనే హక్కు గురించి, కార్తీక మాసం నెల రోజులు మినహించి కొబ్బరి కాయలు అమ్ముకొనే హక్కు గురించి బహిరంగ హక్కు వేలం పాట తేది 18 న బుధవారం రోజు ఉదయం 11.00 గంటలకు అనంతగిరి ఆలయ ప్రాంగణంలో హక్కు వేలం పాట జరుపబడునని తెలిపారు. డిపాజిట్ రూ.1,00,000లు చేయాలని, హక్కు పొందని వారికి డిపాజిట్ వాపసు ఇవ్వబడును అని ఆలయ ధర్మకర్త పద్మనాభం, ఆలయ కార్యనిర్వహణాధికారి నరేందర్ తెలిపారు.


**శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్**

నమోదిత కార్యాలయం : 501, సల్కాన్ అరుం, జసోలా జిల్లా సెంటర్, కొత్తఢిల్లీ - 110025
సిఐఎన్ : యు65900డిఎల్2020పిఎల్‌సి366027

**వేలం ప్రకటన**

శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క దిగువ తెల్పిన రుణగ్రహీతలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంక్ వారి నుండి వారిచే పొందిన బంగారంపై రుణం/లు బ్యాంకు వారిచే జారీచేయబడిన వ్యక్తిగత నోటీసులతో సహా వివిధ డిమాండ్లు మరియు నోటీసులు ఇచ్చినప్పటికీ వారిచే సర్దుబాటు చేయబడ లేదు. రుణగ్రహీతలందరికీ ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంకు వారితో సెక్యూరిటీగా ఉంచిన బంగారు ఆభరణాలు వేలం వేయుటకు నిర్ణయించబడినది మరియు రుణాలు పొందిన శాఖ ఆవరణలలో తదనుగుణంగా **30 డిసెంబరు, 2024న మ॥03.00గం॥లకు** వేలం తేదీగా నిర్ణయించబడినది. రుణగ్రహీత లతో సహా అందరు ఖాతాదారులు మరియు యావన్మంది ప్రజలు వేలం యొక్క నియమనిబంధనల ప్రకారం ఈ వేలంలో పాల్గొనగలరు.

| క్ర. సం | శాఖ | ఖాతా నెం. | ఖాతాదారుని పేరు | తండ్రి/ భర్త లేదా భార్య పేరు | చిరునామా | ఖాతా తెరచిన తేది | చెల్లించవలసిన మొత్తం |
|---|---|---|---|---|---|---|---|
| 1. | జూబ్లీహిల్స్ | 103942511713 | గన్నోజు కేశవ్ | తండ్రి గన్నోజు మొగిలి | ఇం.నెం.22-340/47, బిజెఆర్ నగర్, యాప్రాల్, జవహర్‌నగర్, మేడ్చెల్- మల్కాజిగిరి, తెలంగాణ- 500087 | 24-05-2024 | 160,478.00 |

**వేలం తేది : 30 డిసెంబరు, 2024 న మ॥ 03.00 గం॥లకు**

ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా వేలం నుండి ఏదేని ఖాతాను తొలగించుట లేదా రద్దు చేయుటకు బ్యాంకు వారు హక్కు కలిగి ఉన్నారు.

సం/- అధీకృత అధికారి, శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్